తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
23 మార్చి 2024
పేజీలు : 08

## పల్లె దవాఖాన ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్..



కూసుమంచి మార్చి 22 ( జనం సాక్షి ) :
పార్లమెంట్ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాల పరిశీలన కోసం శుక్రవారం రోజున మండలంలోని పలు గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలన చేస్తూ ఆకస్మికంగా జుజ్జులరావుపేటలోని పల్లె దవాఖాన ను సందర్శించారు అక్కడ ఉన్న ఏఎన్ఎం కృష్ణవేణి ని గ్రామంలో ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలను అడిగి తెలుసుకున్నారు అక్కడికి వచ్చిన గ్రామ ప్రజలను ఆరోగ్య ఉపకేంద్రం ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలు అందుతున్నాయని ఆయన ఆరా తీశారు ఆరోగ్య సిబ్బంది ఇచ్చిన సమాచారం ప్రజలు చెప్పిన సమాధానానికి ఆయన సంతృప్తి చెంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆయన ఆరోగ్య సిబ్బందికి సూచన చేశారు ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మండల తహసీల్దార్ సురేష్, మండల అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రెడ్డి ఇతర మండల అధికారులు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మదిరలో దొంగలు బాబోయ్ దొంగలు




మధిర ఆర్సి,మార్చి22(జనంసాక్షి)
మధిరలో కొంత కాలంగా వరుస దొంగతనాలు జరుగుతున్న నేపద్యంలో ప్రజలు హడలెత్తుతున్నారు.పధకం ప్రకారంగా వీలైనచోట్ల వస్తు వాహనాలు దొంగల బారిన పడ్తున్నాయి.గుడిని, ఇళ్లను, టు వీలర్ బండ్లను దోచుకుంటున్న దొంగలు.మదిరలో టూవీలర్ బండ్లు పార్కింగ్ చేయాలంటే భయపడుతున్న ప్రజలు,ఆందొళన చెందుతున్నారు.లబోదిబోమంటున్న దొంగల దోపిడియితీ భయపడుతున్న ప్రజలు చాలాచోట్ల నిఘా నేత్రాలు పని చేయకపొవటం వల్ల అదే అదనుగా తీసుకొని, సీసీ కెమెరాలు పనిచేయని ప్రాంతాలలోనే ఎక్కువగా దొంగతనాలు జరుగటం విశేషం. సీసీ కెమెరా లు పనిచేయని ప్రాంతాలు తెలుసుకొని దొంగతనాలు చేస్తున్న దొంగల ముఠా,మత్తు మందు, గుట్కా, జల్సా లకు బానిసై అదును చూసి మాటు వేసి దొంగతనాలు చేస్తున్నారు. సూటు బూటు వేసుకొని జల్సా లకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్నారని తెలుస్తుంది. ఇప్పటికైనా పోలీస్ అధికారులు పనిచేయని సీసీ కెమెరాలు స్థానంలో వెంటనే నూతన కెమెరాలు ఏర్పాటు చేసి శాంతి భద్రతలు పర్యవేక్షించాలని మధిర ప్రజలు కోరుకుంటున్నారు.

## పాటరాయాలంటే కత్తుల వంతెన దాటాలి.. కన్నీటి సంద్రం ఈదాలి..

### పల్లెల్లో పనిచేసేవారు పాడుకున్న పాటలే నా రచనలకు పునాది

### తన ప్రతిభ అమ్మనాన్నలకు చెందుతుంది -ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): పల్లెల్లో పనిచేసే ఆడవారు, కూలీలు పాడుకునే జానపదులు, చిందుయక్షగానాలు తన రచనలకు పునాదులని, పాటరాయాలంటే కత్తుల వంతెన దాటాలని,కన్నీటి సంద్రం ఈదాలని, పాటల రచన పూలపాన్పు కాదని అయినా నిరాశ అవసరం లేదని ప్రముఖ సినీ గేయ రచయిత, జాతీయ ఉత్తమ గేయ రచయిత అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ అన్నారు.ప్రపంచ కవిత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రాత్రి మనమ్ వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధాకర్ పివిసి ఎండీ మీలా మహాదేవ్ అధ్యక్షతన నిర్వహించిన అశోక్ తేజతో ఓ సాయంత్రం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి సాహితీప్రియులను ఓలలాడించారు. ప్రజావాగ్గేయకారుడు,పోరాటయోధుడు తన తండ్రి సుద్దాల హనుమంతులోని డిఎన్ఏ,తల్లి జానకమ్మలోని జన్యువు తన పాటలకు ఆధారమని అన్నారు.తన ప్రతిభ తన అమ్మనాన్నలకుచెందుతుందని ప్రకటించారు.కత్తిని కౌగిలించుకోవడమే కవిత్వమని, పాటరాయడం తెలిసిన వారికి చాలా సులువని,రాయడం తెలియని వారికి ఎన్నడూ రానివిద్య అని వివరించారు. ప్రజాగళంలోనే కావ్య లక్షణం ఉంటుందన్నారు.తాను కవిగా, వక్తగా,రసజ్ఞుడుగా ముప్పేటగా ఉన్నానని అన్నారు.తన శ్రమ కావ్యం,నేను అడవిని మాట్లాడుతున్నా, శూద్ర గంగావతరణి ప్రత్యేక రచనలుగా నిలుస్తాయన్నారు. కవిత్వం పుట్టింది పాటతోనే అని, మిగతా 2లో..

## రేషన్ డీలర్ల యదేచ్చగా బియ్యం వ్యాపారం



### అధికారుల పర్యవేక్షణ లోపంతో రేషన్ డీలర్లు రెచ్చిపోతున్నారు

### నూకలుగా చేసి నల్ల బజార్లకు తరలిస్తున్న వైనం

### పది రూపాయల కిలో బియ్యం కొని 20 రూపాయల కిలో అమ్ముతున్న వైనం

### అధికార పార్టీ అండదండలతో రెచ్చిపోతున్న వైనం

### మర్రిగూడ,మాల్, చింతపల్లి లో రైస్ మిల్లులలో రేషన్ బియ్యం నూకలుగా మారుస్తున్న వైనం

మర్రిగూడ, మార్చి 22, జనంసాక్షి: మర్రిగూడ మండల వ్యాప్తంగా రేషన్ డీలర్లు యదేచ్చగా బియ్యం వ్యాపారం చేస్తున్నారు, టన్నుల్లో నల్ల బజారుకు సరఫరా అవుతున్న రేషన్ బియ్యం, రాత్రి వేళలో రైస్ మిల్క్ తరలించి నూకలుగా మార్చి లక్షల్లో వ్యాపారం సాగు తుంది, అధికారుల నిఘా లేకపోవడం వల్ల అక్ర మార్కుల వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా విరాజుల్లుతుంది, ప్రతి నెల రేషన్ షాపులోనే బయో మెట్రిక్ లో తంబు పెట్టించి బియ్యానికి బదులుగా డబ్బులు ఇస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి, కొన్నిసార్లు బలవంత పెడుతున్నట్లు తెలుస్తోంది, రేషన్ డీలర్లు దగ్గర్లో ఉన్నటువంటి రైస్ మిల్లులకు బియ్యాన్ని తరలిం చి అక్కడే నూకలుగా మార్చి ఎవరికి అనుమానం రాకుండా పశువుల దాన కు, కోళ్లదానకు సరఫరా చేసినట్టు తెలుస్తుంది , మర్రిగూడ.మాల్ .చింతపల్లి రైస్ మిల్లులలో రేషన్ బియ్యం నూకలు గా మారుస్తున్న వైనం లక్షల్లో వ్యాపారం లావాదేవీలు కొనసాగుతు న్నాయి, ఊర్లలో బిక్షం ఎత్తుకునే బిచ్చగాళ్లకు సైతం బియ్యం దొరకని పరిస్థితి ఏర్పడింది, ప్రజలు బియ్యానికి బదులు డబ్బులు ఇస్తున్నారు, అంటే అర్థం అవుతుంది పరిస్థితి ఏ విధంగా ఉందో రేషన్ షాప్ నుండి బియ్యం ఇంటికి కూడా రావడం లేదు షాపులోనే కొనుగోలు జరిపి బియ్యాన్ని నల్ల నల్ల బజార్ తరలిస్తున్నారు, అధికారులు వీటిపై దాడులు జరిపి బియ్యం డంపింగ్ యార్డ్ లను కనిపెట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మహిళా శక్తి.. ప్రగతికి దీప్తి

**నల్గొండ బ్యూరో, మార్చ్ 23,(జనం సాక్షి)**



గ్రామీణ మహిళల అభ్యున్నతికి ఏర్పాటు చేసిన సంగాలు మరింత బలోపేతం కానున్నాయి. సభ్యులు ఆర్థికాభివృద్ధి సాధించేలా ప్రభుత్వాలు వివిధ పథకాలను అమలు చేస్తున్నాయి. రాష్ట్రంలో సెర్ప్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. తాజాగా ‘ తెలంగాణ మహిళాశక్తి’ పథకానికి శ్రీకారం చుట్టింది. నల్లగొండ జిల్లాలో 28,187 సంఘాలు ఉండగా ఇందులో 2,96754 మంది సభ్యులు ఉన్నారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో 17,457 సంఘాలు ఉండగా, 181,476 మంది సభ్యులు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 14842 సంఘాలు ఉండగా,155,997 మంది సభ్యులు ఉన్నారు.వీరికి ప్రతి ఏటా లక్ష్యం మేరకు ప్రభుత్వం రుణాలు అందిస్తూ ఆర్థికాభివృద్ధికి తోడ్పాడునందిస్తోంది. సంఘాలు రుణాలు తీసుకుంటూ తిరిగి చెల్లించడంలోనూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒక్కో సంఘానికి రూ.20లక్షల వరకు రుణం అందిస్తుండగా, దశల వారీగా రూ.కోటి వరకు అందించడమే కాకుండా తీసుకున్న రుణానికి వడ్డీ ప్రభుత్వం చెల్లిస్తున్నట్లు ప్రకటించడంతో సంఘాలు మరింత పటిష్టం కానున్నాయి.

**వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ...**

తీసుకున్న రుణాలతో సభ్యులు చిరువ్యాపారాలు ఏర్పాటు చేసుకునేలా, వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. అతివలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రణాళిక రూపకల్పన చేశారు. మిగతా 7లో..

# అమరవీరుల దినోత్సవాన్ని సేవ్ డెమోక్రసీ డేగ నిర్వహించాలి..

## ఎస్ కే యం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు..

దమ్మపేట మార్చి 22 (జనం సాక్షి):



దమ్మపేట మండలం స్థానిక సిపిఎం ఆఫీస్ నందు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మార్చి 23వ తేదీన భగత్ సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల అమరవీరుల దినోత్సవాన్ని సేవ్ డెమోక్రసీ డేగా పాటించాలని సంయుక్త కిసాన్ మోర్చా (యస్ కె యం) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమావేశంలో జిల్లా కార్యదర్శి అమరలపూడి రాము వెల్లడించారు. ఈ క్రమంలో మండల కేంద్రాలు, గ్రామాల్లో కాగడాలు,కొవ్వొత్తుల ప్రదర్శన లు, అమరవీరు లకు నివాళులు అర్పించడం,సభలు,సమావేశాలు నిర్వహించాలని కోరారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలకు బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రతిజ్ఞ చేయించడం వంటి కార్యక్ర మాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. 23వ తేదీ సాయంత్రం 6 గంటలకు దమ్మపేట సెంటర్లో జరుగు కొవ్వొత్తుల ప్రదర్శనక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎస్ కె ఎంతోపాటు,కార్మిక,విద్యార్థి,యువజన, మహిళా,వృత్తి,ఆదివాసీ,గిరిజన, సామాజిక,మైనారిటీ సంఘాలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్కేయం జిల్లా నాయకులు అమర్లపూడి రాము,దొడ్డ లక్ష్మీనారాయణ,సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా నాయకురాలు తోడం దుర్గమ్మ,ఏఐపికెఎంఎస్ జిల్లా నాయకులు కురుసం ముత్యాలరావు, ఏఐపీకేఎస్ నాయకులు పందూరి వీరబాబు సిఐటియు నాయకులు కొప్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పాటరాయాలంటే కత్తుల వంతెన దాటాలి.. కన్నీటి సంద్రం ఈదాలి..



పని పాట అన్నారు.కాని పని పద్యం, పని శ్లోకం అనలేదన్నారు. పాటను కావ్యంలాగా రాయాలనే ఆలోచన ఉందని, 18 పద్యాల విలువ,18 వాక్యాల విలువ ఒకటిగా ఉండాలన్నదే తన సంకల్పమన్నారు. ఎర్రకవి, విప్లవకవి అన్న గుర్తును చెరిపేసేలా ఎర్రకవి కాదు కుర్రకవి అని కూడా నిరూపించుకున్నానని అన్నారు. క్షణ క్షణం నవ్యత్వంతోనే కవిత్వం బతికిఉంటుందన్నారు. తాను

అబ్దుల్ కలాం చేతుల మీదుగా జాతీయఅవార్డు తీసుకున్నానని తెలిపారు. ఆశయం, చిత్తశుద్ధికి తోడు నిజాయితీ, నమ్మకం ఉంటే పదిరకాల చేతులు మనకుతోడ్పాటును అందిస్తాయని అన్నారు. కవులందరూ సృజనకారులేనని అన్నారు. పోతనచెప్పినట్టు కన్నంత, విన్నంత, తెలిసినంతగా చూసి, విని అనుభవంతో రాసినపాటలకు కలకాలం నిలబడతాయని అన్నారు. ఇప్పటి వరకు 1950 సినిమాలలో 2950పాటలు, రెండువేల ప్రజాగేయాలు రాసినట్టు వివరించారు. ప్రముఖకవి, జర్నలిస్ట్ ప్రసేన్ ప్రధానవక్తగా సుద్దాల అశోక్ తేజ పాటలను సమీక్షించారు. బుర్రి వెంకటేశ్వర్లు బృందం ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ప్రముఖ రైస్ మిల్లర్ కక్కిరేణి చంద్రశేఖర్, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి శంకర్, ప్రముఖ రియల్టర్ బొలిశెట్టి మధు, గెల్లి అంజన ప్రసాద్, శేఖర్, చిట్టిపాక వీరయ్య,వీరారెడ్డి, డాక్టర్ బంటు కృష్ణ, హెూప్ స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు దైద వెంకన్న, యమా ప్రభాకర్, బోనగిరి భాస్కర్, శీల అవిలేను,గుండా రమేష్, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబిసిడబ్ల్యూఓ కృష్ణవేణి ను సస్పెండ్ చేయాలి

## ఏజెన్సీ గోపాల్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్

### జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్

నల్గొండటౌన్, మార్చి 22(జనంసాక్షి)

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బిసిడీడీ కార్యాలయం ముందు ధర్నా చేసి బిసి డిడి రమేష్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టల్ వర్కర్లు విషయం లో జరిగిన అవినీతి అక్రమాల పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా లో బీసీ సంక్షేమ హాస్టల్ లో వర్కర్ల సమస్య విపరీతంగా వుందని హాస్టల్ లో విద్యార్థుల సంఖ్య వున్నా దగ్గర వర్కర్లు అవసరం ఉందని చాలా సార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం గ్రామీణ ప్రాంతాల్లో నుంచి బిసి సంక్షేమ హాస్టల్ లో చేరిన విద్యార్థినీ విద్యార్థుల చదువులు ముందుకు పోతావాలని హాస్టల్ లో చేరిన విద్యార్థినీ విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకుండా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బిసి సంక్షేమ శాఖలో నల్లగొండ జిల్లా లో వర్కర్ల విషయంలో జరిగిన అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ ఏబీసీడబ్ల్యూఓ కృష్ణ వేణి మేడమ్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని నిరుపేద కుటుంబాల దగ్గర లక్షలు రూపాయలు వసూలు చేసిన ఏబీసీడబ్ల్యూఓ కృష్ణ వేణి మేడమ్ ను తక్షణమే సస్పెండ్ చేసి జరిగిన అవినీతి అక్రమాల పై సమగ్ర విచారణ జరిపి చేతులు మారినా లక్షల రూపాయలు ప్రభుత్వానికి రికవరీ చేసేవిధంగా జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే ఈ మధ్య కాలంలో లో 62మంది ని నూతన వర్కర్లు గా నియమించి ఒక్కొక్క నిరుపేద కుటుంబాల వర్కర్ల దగ్గర కృష్ణ వేణి మేడమ్ 50000వేల రూపాయలు ఏజెన్సీ గోపాల్ రెడ్డి 5000రూపాయాలు తీసుకుని బిసి సంక్షేమ హాస్టల్ లో వర్కర్ల విషయంలో చాలా గొల్ మాల్ జరిగింది, తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బిసి సంక్షేమ హాస్టల్ లో ఏబిసిడబ్ల్యూఓ కృష్ణ వేణి ను జిల్లా కలెక్టర్ ఆదేశాలు,బిసి సంక్షేమ హాస్టల్ రాష్ట్ర కార్యాలయం స్పందించి నల్గొండ జిల్లా ఏబిసిడబ్ల్యూఓ లో కృష్ణ వేణి మేడమ్,వేణు సేక్షన్ ఆఫీసర్ ఇద్దరు కలిసి లక్షల రూపాయలు సమ స్కాం చేసిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జరిగిన అవినీతి అక్రమాల పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చేతులు మారినా డబ్బులు ప్రభుత్వానికి రికవరీ చేయాలని లేని పక్షంలో ఎస్ ఎఫ్ ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య,కోరె రమేష్ స్పందన,అంజలి తదితరులు పాల్గొన్నారు.



# కేజ్రీవాల్ అరెస్టు మోదీ ఓటమికి నాంది !

**ఖమ్మం ఆర్సి, మార్చి 22 (జనంసాక్షి) :**

ఆమ్‌ఆద్మీపార్టీ జాతీయ అధ్యక్షుడు, డిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్టు మోదీ ఓటమికి నాంది గా వివిధ పక్షాల రాజకీయ నేతలు ధ్వజం ఎత్తారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లోఆప్ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో ఇండియా కూటమి, వివిధ రాజకీయ పక్షాల నేతలు నల్లబ్యాడ్జీలు ధరించి ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టు ను నిరశించారు. ప్రజల తరపున పనిచేసే ముఖ్యమంత్రులను అరెస్టు చేయించి,భయోత్పాతంతో పార్లమెంటు ఎన్నికల్లో నెగ్గాలనే పాసిస్టు ఆలోచన తో మోదీ ఉన్నారని నేతలు విమర్శించారు. ఆమ్‌ఆద్మీపార్టీ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆఫ్ తెలంగాణా కోర్కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు తొలుత మాట్లాడుతూ 2015నుండిబిజెపి ఎన్నికల పరాబవం సుభరించలేక కేజ్రీవాల్ పట్ల మోదీ కక్షపూరితంగా వ్యావహారిస్తున్నారని సోదాహరణంగా వివరించారు. డిల్లీ లిక్కర్ కుంభకోణం మోదీ అబద్దాల ఫ్యాక్టరీ లో ఉత్పత్తి అయిన కట్టుకథేనని వివరించారు. కేజ్రీవాల్ అరెస్టు మోదీ ఫాసిస్టు రూపానికి పరాకాష్టగా పేర్కొన్నారు. సుప్రింకోర్టు ఆదేశాల మేరకు ఎలెక్టోరల్ బాండ్ల ద్వారా మోదీ అవినీతి బురద బయటపడడంతో దిక్కుతోచని మోదీ దాన్ని మభ్య పెట్టేందుకు ప్రతిపక్ష నేతలపై దాడులు, అరెస్టు లు చేస్తున్నాడని ఆయన విమర్శించారు. సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి అవినీతి ని కప్పి పెట్టుకోవడానికే, ప్రతిపక్షాల పై ఇడి, సిబిఐ,ఐటీ పేరుతో దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ సంస్థలను తమ జేబు సంస్థ లు గా బిజెపి మలచుకొని ప్రతిపక్షాలు పై దాడులు చేస్తుందని దుయ్యబట్టారు. అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు మోదీ పిరికి రూపానికి నిదర్శనంగా పేర్కొన్నారు. పిసిసి సభ్యులు,నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ మతచాందసవాది మోదీ అదికారం లోనికి మళ్ళీ వస్తే ప్రజాస్వామ్యం అనే మాటకే ఇక అర్థం ఉండదని అన్నారు. బిజెపి ఎలెక్టోరల్ బాండ్లు బయట పెట్టడం లో యస్బిఐ పై ఎవరు వత్తిడి తెస్తున్నారని అన్నారు. కేజ్రీవాల్ అరెస్టు, కాంగ్రెస్ బ్యాంకు అకౌంట్లు సీజ్ చేయడం లాంటి చర్యలు చూస్తుంటే బిజెపి మోదీని ఓటమిభయం వెంటాడు తుందని ఆయన విమర్శించారు. మోదీ ఎన్ని



ప్రయత్నాలు చేసినా ఇండియా కూటమి గెలుపు ను ఆపలేరని అన్నారు. సిపిఐయంయల్(ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి గొకినపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పదేళ్ళు అదికారంలో ఉన్న బీజేపీ దేశాన్ని సర్వనాశనం చేసింది,ప్రజలనుమోస పూరితంగా, మాయమాటలు తో మభ్య పెడుతూఅదానీలకు దోచి పెడుతూ మళ్ళీ అదికారంలోనికి రావాలని ప్రయత్నూచేస్తుందని అన్నారు. అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్టును ఖండించారు. పాసిస్టు బిజెపిని ఓడించాలని ఇటీవల జరిగిన తమ జాతీయ మహాసభలు తీర్మానం చేసిన విషయం ఆయన గుర్తు చేశారు. సిపిఐ రాష్ట్ర నాయకులు జితేంద్ర రెడ్డి మాట్లాడుతూ అవినీతి లో కూరుకు పోయిన బిజెపి పార్టీ రాజ్యాంగ సంస్థలు ఇడి, సిబిఐ,ఐటీ సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష పార్టీలు పై కేసులు పెట్టి వేధిస్తుంది, ప్రస్తుతం కేజ్రీవాల్ అరెస్టు ద్వారా బిజెపి పతనం అంచులు చేరుకుందని దుయ్యబట్టారు. తెలంగాణాజనసమితి నగర అధ్యక్షుడు జలగేపల్లిరవి మాట్లాడుతూపేద ప్రజల విద్యా, వైద్యం కోసం పనిచేసిన కేజ్రీవాల్ అరెస్టు అక్రమం అన్నారు. బిజెపి,మోదీ లో పెరుగుతున్న అసహనం ఓటమికి చిహ్నం గా భావించాల న్నారు. సిపిఐ యంయల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు యస్కే ఖాశీం మాట్లాడుతూ రైతాంగ ఉద్యమాలు అణచివేసిన మోదీ నియంత స్వరూపం కేజ్రీవాల్ అరెస్టు తో పరాకాష్టకు చేరిందని ధ్వజం ఎత్తారు. సభలో ఆఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్,సహాయ కార్యదర్శి సిద్దెల రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నేత తాటి వెంకటేశ్వర్లు, పిఓడబ్ల్యు నేత ఝాన్సీ, సిపిఎం నాయకులు విక్రం, కాంగ్రెస్ నాయకులు గోపాల్,యంయల్ నేతలు సివై పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. వివిధ రాజకీయ పక్షాల కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి కేజ్రీవాల్ అరెస్టు కు నిరసన తెలిపారు.

# నూతన విద్యా విధానంతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకం?

## లోపాల పుట్ట నూతన విద్యా విధానం

## జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్



మధిర ఆర్సి,మార్చి22(జనంసాక్షి)
డివైఎఫ్ఐ,ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మధిర మండలం సిరిపురం గ్రామ పాఠశాలలో సదస్సులోభగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ 93 వర్ధంతి వారోత్సవాల సందర్భంగా కేంద్రం తెచ్చిన నూతన విద్యా విధానం 2020 ను తీరుని నిరసిస్తూ సదస్సు నిర్వహించడం జరిగింది. నేటితరం విద్యార్థులకు ఉపయోగపడాల్సిన కొత్త విధానాలను అమలు చేయాల్సింది పోయి నూతన విద్యా విధానం పేరుతో అనాగరిక చర్యలను తెరపైకి తెస్తున్న కేంద్ర విద్యా విధానాన్ని ఖండిస్తున్నామని మద్దాల ప్రభాకర్ వివరించారు.ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కనపర్తి వీరేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న విద్యా విధానాలు విద్యార్థులకు భవిష్యత్తును నిర్దేశించే విధంగా ఉండాలి తప్ప వాళ్ళ కాళ్ళకు సంకెళ్లుగా మారకూడదని పేర్కొన్నారు. నూతన విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కొనసాగుతున్న విధానానికి స్వస్తి పలికి అంతకంటే అనాగరిక విధానాన్ని విద్యార్థులకు బోధించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న నేటి రోజుల్లో విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని నూతన విద్యా విధానాన్ని అమలు పరచాల్సి ఉండగా తాజాగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యా విధానం పూర్తిగా లోప భూయిష్టంగా ఉందని ఆరోపించారు. నూతన విద్యా విధానం అంటూ కొత్త పేరుతో విద్యార్థులను మోసం చేసే ఈ చర్యలకు కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధానం కంటే పాత విధానమే ఎంతో మేలైనదిగా ఉందని స్పష్టం చేశారు. జాతీయ నూతన విద్యా విధానాన్ని విరమించుకొని పక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలకు విద్యార్థులందరూ శ్రీకారం చుట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుందని హెచ్చరించారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని కలలు కంటున్నా ప్రధాని నరేంద్ర మోడీ ఆశలను విద్యార్థి లోకం అడ్డుకుంటుందని హితవు పలికారు.బిజెపి కుట్ర పూరితంగా నూతన విద్యా విధానం తీసుకొచ్చిందని, దీని ద్వారా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకం మారే అవకాశం వుందని, నూతన విద్యా విధానంకు వ్యతిరేకంగా విద్యార్దులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సులో డివైఎఫ్ఐ నాయకులు అభిషేక్, కళ్యాణ్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంఘాల అకౌంట్ లని ఫ్రీజ్ చేయడాన్ని నిరసిస్తూ ఎన్ఎస్ యూ ఐ ఆధ్వర్యంలో ధర్నా





నల్గొండటౌన్, మార్చి 22(జనంసాక్షి)
జాతీయ కాంగ్రెస్ పార్టీ యొక్క అనుబంధ సంఘాల అకౌంట్ లని ఫ్రీజ్ చేయడాన్ని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బీవి శ్రీనివాస్ ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్ పిలుపు మేరకు యూత్ కాంగ్రెస్, మరియు ఎన్ ఎస్ యూ ఐ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించి మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేసి రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట రాకేష్, నల్లగొండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జహంగీర్ బాబా, నల్గొండ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, ఎన్ ఎస్ యూ ఐ నల్లగొండ అసెంబ్లీ అధ్యక్షులు మనిమద్దే సాయిరాం, కనగల్ మండల అధ్యక్షుడు కూసుకుంట్ల రాజిరెడ్డి, కొప్పు నవీన్, గౌని నరేష్, సాయికుమార్, రావుల వెంకటేష్, సిద్ధార్థ, జనార్ధన్, పాదం అనిల్ గారు, దాసరి విజయ్, శక్తి సూపర్ షీ జిల్లా కో ఆర్డినేటర్ సంగెం కీర్తి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయల అభివృద్ధికి విరాళం సేకరణ

ఆత్మకూర్ (ఎం) మార్చి 22 (జనంసాక్షి) కూరెళ్ళ గ్రామంలో దేవాలయ అభివృద్ధికి దేవాలయల కమిటీ అధ్యక్షులు గుండా బాలాజీ ఆధ్వర్యంలో విరాళం సేకరణ చేశారు. సాయి వెంకటేశ్వర మోడ్రన్ రైస్ మిల్ వ్యవస్థాపకులు ఇరుకుల శ్రీనివాస్ లావణ్య గుప్తా దంపతులు మరియు కుమారుడు నిఖిల్ సాయి 3లక్షల16 వేల రూపాయలు విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మోతె యాదిరెడ్డి సలహాదారులు భాషబోయిన రాములు కమిటీ సభ్యులు ఎరుకల స్వామి భాషబోయిన సత్యనారాయణ గుండ భద్రయ్య సుధగాని రమేష్ కందుల సంతోష్ కడెం నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఐక్యంగా అభివృద్ధి బాటలో కారేపల్లి సోసైటీ రైతుకు అందుబాటులో సేవలు



కారేపల్లి, మార్చి 22 (జనంసాక్షి) : కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం ఐక్యంగా అభివృద్ధి బాటలో నడిపిస్తున్నట్లు సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సంఘం మహాజన సభ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన సోసైటీ అవరణంలో జరిగింది. సోసైటీ పాలకవర్గం ఐక్యంగా రైతుకు సేవలందించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆదేశాలతో జరిగిన ఈ మహాసభలో చైర్మన్ దుగ్గినేని మాట్లాడుతూ గడిచిన నాగేండ్లలో సంఘం పరపతి, పరపతేతర వ్యాపారాల్లో వృద్ధి సాధించిందన్నారు. గతేడాది 35.81 లక్షలు లాభాలు గడించిందన్నారు. 2020 ఫిబ్రవరి లో అధికారం చేపట్టిన పాలకవర్గం సంఘంలో సభ్యులను 5698 రూ.176.62 లక్షల వాటాధనం నుంచి 6493 మందితో రూ. 196.80 లక్షలకు పెంచుకోవటం జరిగిందన్నారు. ప్రస్తుతం రుణాలు తీసుకున్న రైతులు 3914 మంది ఉన్నారన్నారు. 2020లో రైతులకు రూ.1701.57 లక్షల ఇవ్వగా 2024 వరకు రూ. 1908.27 లక్షలకు పెంచామన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచి రైతు సేవకు అంకితమవుతున్నామన్నారు. రైతులు తీసుకున్న రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి రుణాలను రెన్యూవల్ చేసుకోవటం ద్వారా వడ్డీ రాయితీ, రుణమాఫీ మాఫీ అర్హత పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోషయ్య, బానోత్ హిరాలాల్, దేగల ఉపేందర్, మధ్యాహ్నపు శ్రీనివాస్, కార్యదర్శి బొల్లు హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యేను కలిసిన ఎస్సీ సెల్ అధ్యక్షులు టోనీ



కారేపల్లి, మార్చి 22 (జనంసాక్షి) : వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ను శుక్రవారం కారేపల్లి మండల ఎస్సీసెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) కలిశారు.
హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్‌లో గృహప్రవేశం చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యేకు వివరించారు.

## మోకాళ్ళు అరిగిపోతే ఆపరేషన్లు చేస్తే ఎటువంటి ఇబ్బంది ఉండదు

## ఆర్థోపెడిక్ డాక్టర్ సునీల్ దాచేపల్లి




ఖమ్మంటౌన్,మార్చి22(జనంసాక్షి)
ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ , కీహోల్ ఆర్థోపెడిక్ డాక్టర్ సునీల్ దాచేపల్లి , యశోద హాస్పిటల్ సోమాజిగూడ , ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ యొక్క సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పటివరకు మోకాళ్ళకు సంబంధించిన ఆపరేషన్లు సుమారు 15 వేల పైగా చేయడం జరిగిందని దీనిలో 400 రోబోటిక్ సర్జరీలు చేయడం జరిగిందని తెలిపారు . మోకాళ్ళు అరిగిపోతే ఆపరేషన్లు చేస్తే ఎటువంటి ఇబ్బంది ఉండదని అందుకని ప్రజలలో అపోహ పోవాలని మా చిరు ప్రయత్నం అని తెలిపారు . మొదటి రెండు స్టేజీలలో ఇంజక్షన్ సరిపోతుందని అన్నారు . తరవాత రెండు స్టేజీలలో మోకాళ్ళ మార్పిడి ఆపరేషన్ చాలా సక్సెస్ అవుతాయని తెలిపారు . మోకాళ్ళ అరుగుదలకు పలు రకాల వైద్యాలు అందుబాటులో ఉన్నాయని , లాస్ట్ స్టేజి మాత్రం ఆపరేషన్ మాత్రమే సక్సెస్ అవుతుందని చెప్పారు . రోబోటిక్ సర్జరీ ద్వారా నొప్పి తక్కువ ఉండి , గాటు తక్కువ ఉండి ఫిజియోథెరపీ కూడా చాలా సులువుగా అవుతుందని ప్రముఖ వైద్యులు తెలిపారు.

## కారేపల్లి బీసీ కాలనీ ఉపాధ్యాయుడి సస్పెన్షన్

కారేపల్లి, మార్చి22(జనంసాక్షి) :
కారేపల్లి బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పీ.రామగోపి పై సస్పెన్షన్ వేటు పడింది. దీనికి సంబంధించి జిల్లా విద్యాశాఖాధికారి ఈ.సోమశేఖరశర్మ నుండి శక్రవారం ఎంఈవో జయరాజ్‌కు వచ్చాయి. దానిని ఎంఈవో సంబంధిత ఉపాధ్యాయుడు రామగోపి అందజేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించటం, ఉన్నతాధికారుల అనుమతి లేకుండా పాఠశాలలో ఒక విద్యావాలంటీరును ఏర్పాటు చేయటం. విదేశాలకు వెళ్ళి వచ్చి ఉన్నతాధికారుల అనుమతి తీసుకోకుండా విధులకు హాజరవటం వంటి కారణాలతో పాటు విద్యాశాఖ ప్రతిష్టను దెబ్బతీశారని పేర్కొంటూ రామగోపిని సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఈ.సోమశేఖర్‌శర్మ సస్పెన్షన్ ఉత్తర్వులలో పేర్కొన్నారు. సస్పెన్షన్ పిరియడ్‌లో హెడ్ క్వార్టర్ వీడి పోవద్దని ఉత్తర్వులలో డీఈవో తెలిపారు.

## నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే కేసు



కారేపల్లి, మార్చి22 (జనంసాక్షి) : నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే కేసు నమోదు చేస్తామని కారేపల్లి ఎస్సై ఎన్.రాజారామ్ అన్నారు. శుక్రవారం కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో ఎస్సై ఆధ్వర్యలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్ నింబధనలు తప్పించుకోవటానికి వాహనం నెంబర్ ప్లేట్ లేకుండా కొందరు, అస్పష్ట నెంబర్ ప్లేట్ మరి కొందరు వాహనాలను నడుపుతున్నారన్నారు. వివిధ నేరాలకు పాల్పడే వారు సైతం నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నారని తెలిపారు. వారికి చెక్ పెట్టేందుకు వాహనాల తనిఖీ చేస్తున్నామన్నారు. ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ వేయని వాహనదారులపై 420/ 511 సెక్షన్ల తో పాటు ఎంఈ చట్టం క్రింద కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

# బోనకల్ చెక్ పోస్ట్ వద్ద ముమ్మర తనిఖీలు

బోనకల్ ,మార్చి 22 (జనంసాక్షి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంటుందని ఖమ్మం ఆర్డీవో గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బోనకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్పోస్ట్ ను శుక్రవారం ఆర్డిఓ గణేష్ స్థానిక తాసిల్దార్ పున్నం చందర్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనకల్ మండల పరిధిలో ప్రవేశించే మార్గంలో చెక్ పోస్టు ఏర్పాటు చేసి కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసులు, రెవెన్యూ తదితర సిబ్బంది చేత తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా నగదు, నగలు తరలిస్తే సీజ్ చేస్తామన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లొద్దని, పెద్ద మొత్తంలో నగదు ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో గణేష్ ,తాసిల్దార్ పున్నం చందర్ , ఎంఆర్ఐ లక్ష్మణ్, స్థానిక పోలీస్ సిబ్బంది ,కేంద్ర బలగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఎన్.ఆర్.ఐ పేరెంట్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం..

ఖమ్మంటౌన్,మార్చి22(జనంసాక్షి)
ఎన్.ఆర్.ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం ఈరోజు ఉదయం 10 గంటలకు వాసిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు జిల్లా కమిటీ అధ్యక్షులు ఎం స్వరూప రాణి అధ్యక్షత వహించారు ఈ రెండు సంవత్సరాల కాలం కాలంలో అసోసియేషన్ చేసిన కార్యక్రమాలు వివరించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ తాత మధు హాజరై అసోసియేషన్ అవశ్యకత మరియు మన పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ రాబోయే కాలంలో అసోసియేషన్ ద్వారా పూర్తిస్థాయి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని అదేవిధంగా ఇతర దేశాల్లో ఉన్న మన పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేసినారు ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రిపోర్ట్ ప్రవేశపెట్టి తదుపరి దానిపై చర్చలో పాల్గొని తన కమిటీ రిపోర్ట్ ని ఆమోదించడం జరిగింది తదుపరి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు బత్తిని నీరజ ఉపాధ్యక్షులు .శ్రీనివాసరావు దుగ్గి లక్ష్మి , రాయల రవికుమార్ నెల్లూరు వీరబాబు కార్యవర్గ సభ్యులు హాజరై హాజరైనారు జనగణమన అధినాయక జయహే అనే జాతీయ గీతంతో వందల సమర్పణతో ముగించడం జరిగింది.

# నాయి బ్రాహ్మణ సమైక్య సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా గజ్జెల్లి వెంకన్న



ఖమ్మంటౌన్,మార్చి22(జనంసాక్షి)
తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా గజ్జెల్లి వెంకన్న. తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఖమ్మం పట్టణానికి చెందిన.గజ్జెల్లి వెంకన్న ఎన్నికయ్యారు. ముఖ్యంగా రాష్ట్రంలో మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణ అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి. ఆర్థిక శాఖ మరియు విద్యుత్ శాఖ మల్లు బట్టి విక్రమార్క .వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవెన్యూ మరియు ఇన్ఫర్మేషన్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ వారి సహకారంతో రాష్ట్రంలో నాయి బ్రాహ్మణుల సమస్యల కోసం పాటుపడతామని ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి పథకాన్ని చేరవేర్చి విధంగా మేము పని చేస్తామని ఈ కార్యక్రమంలో డాక్టర్ లింగంపల్లి దయానంద్ సింగిరాల వెంకట్ స్వామి దేవరకొండ శ్రీనివాసరావు శ్రీరాముల రాజశేఖర్ పగిడి పాల వెంకన్న ఆవుదుర్తి మల్లికార్జున్ మావునూరి శ్రీనివాస్ గజ్జెలి నాగార్జున. తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తితో పోరాటాల్లో ముందుకెళ్లాలి

ఖమ్మంటౌన్,మార్చి22(జనంసాక్షి)
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారత ఉద్యమ కెరటం భగత్ సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు సంఘం జిల్లా కార్యదర్శి రాంబాబు పాల్గొని మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో ముఖ్య పాత్ర పోషించినటువంటి వ్యక్తి భగత్సింగ్ అని 23 సంవత్సరాలకే ఊరి కంబాన్ని సైతం లెక్కచేయకుండా దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించినటువంటి వ్యక్తి భగత్ సింగ్ అని ఆయన ఉద్యమ స్ఫూర్తితో నేటి యువత విద్యార్థులు సమస్యల పరిష్కారం కోసం ముందుకెళ్లాలని వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, తుడుం ప్రవీణ్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, రాజు సహాయ కార్యదర్శులు సరళ, సాయి, వెంకటేష్ ,నాయకు లు తరుణ్, మహేష్ ,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విద్యార్థులు అవగాహన ర్యాలీ



ఖమ్మంటౌన్,మార్చి22(జనంసాక్షి)
ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా జిల్లా ఈ శాఖ సిబ్బందితో కలిసి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విద్యార్థులు అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. అడవులను సంరక్షించుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూన్న ప్లకార్డులను ధరించి, అడవులను కాపాడుకోవలసిన అవసరాన్ని గుర్తు చేస్తూ తద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించుకుందామనే నినాదాలతో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీమతి బెల్లం రాధిక, పలువురు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు సెక్షన్ ఆఫీసర్లు, అటవీ శాఖా సిబ్బంది మరియు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల కార్మికులు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు




బోనకల్ ,మార్చి 22, (జనంసాక్షి): బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వల్ల బాలల హక్కులకు భంగం కలుగుతుందని మండల తహసీల్దార్ పున్నం చందర్ అన్నారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో ఎఫర్ట్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో క్రై సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన మండల స్థాయి బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో తహసీల్దార్ పున్నం చందర్ పాల్గొని మాట్లాడుతూ బాల్యవివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం 21 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న అబ్బాయిలు కానీ 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న అమ్మాయిలకు కానీ వివాహాలు జరిపించడం నిషేధం అని తెలియజేశారు. పిల్లలందరికీ జీవించే, రక్షణ పొందే, అభివృద్ధి చెందే, భాగస్వామ్య హక్కులు ఉన్నాయని ఈ హక్కులలో దేనికి కూడా భంగం కలగకుండా పిల్లల యొక్క మనుగడ, అభివృద్ధి, వారి యొక్క సామర్థ్యాన్ని వినియోగించుకునేలా అన్ని వ్యవస్థలు పనిచేయాలని తెలియజేశారు. మండలంలో ఎక్కడైనా బాల కార్మికులను గుర్తించినా, బాల్యావివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 గాని పోలీస్ హెల్ప్ లైన్ 100 కానీ సమాచారం ఇవ్వాలని అన్నారు. పిల్లల హక్కుల కొరకు కృషి చేస్తున్న ఎఫర్ట్ సంస్థ ను అభినందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మండల నోడల్ ఆఫీసర్ పుల్లయ్య మాట్లాడుతూ విద్య అనేది పిల్లల యొక్క ప్రాథమిక హక్కు అని, విద్య అనేది ఏర్పరచుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ఆటంకాలు లేకుండా భవిష్యత్తు బంగారు మయం చేసుకునే అవకాశం ఉంటుందని అలాకాకుండా చిన్న వయసులోనే బాల కార్మికులుగా మారినట్లయితే వారి యొక్క జీవితం దుర్భరమైతుందని అన్నారు. ఇలాంటి బాల కార్మికులను ఎవరైనా పనిలో పెట్టుకోవడం నేరమని, అలాంటి పరిస్థితుల్లో ఎవరైనా పిల్లలు ఉన్నట్లు గ్రహించితే సంబంధిత శాఖల వారికి తెలియజేసినట్లయితే తగు చర్యలు తీసుకొని ఆ పిల్లలు మరల విద్యను పొందే అవకాశాన్ని కల్పిస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ స్రవంతి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిగినట్లయితే ఆ పిల్లలు శారీరకంగా, మానసికంగా గృహ మరియు లైంగిక కార్యకలాపాలలో బలవంతంగా నెట్టివేయబడతారని, తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురవుతారని అంతేకాకుండా బాలవధువులకు జన్మించిన పిల్లలలో తరచుగా పుట్టుకతో మరణం లేదా తీవ్రమైన శారీరక మరియు మానసిక వైకల్యాలు లేదా ఇతర అనారోగ్య సమస్యలు కలుగుతాయని ఇవే కాకుండా బాల్య వివాహాలు బాలికల యొక్క విద్య, సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధిని నిలిపివేస్తాయని తెలియజేశారు.ఈ సందర్భంగా బాల కార్మికులు బాల్యవివాహాలపై సంస్థ వారు ప్రచురించిన కరపత్రాలను అధికారులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ నరేందర్, ఎఫర్ట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేష్, ప్రాజెక్టు సిబ్బంది, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కమ్యూనిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# నీటి యొక్క ప్రాముఖ్యత పై విద్యార్థులకు అవగాహన

కల్లూరు, మార్చి 22(జనం సాక్షి).
ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 6 నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నీటి యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం రోటరీ క్లబ్బు చెందిన జేబీఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి మనుగడకు నీటి యొక్క ఆవశ్యకత, నీటిని ఏ విధంగా ఉపయోగించాలి , నీటి వినియోగం బయోడైవర్సిటీ , మత్స్య సంపద పెంపొందించుకోవడం, తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. పశుపక్షాదులు , రాబందులు , మన యొక్క ప్రకృతిలో పక్షులను ఏ విధంగా మనం ఆదరించి పెంచాలి ,నీటి వినియోగాన్ని ఎలా ఉపయోగించుకోవాలి భారత దేశ స్థాయిలో బయోడైవర్సిటీ నీటి వినియోగం పర్యావరణ పరిరక్షణ తదితర అంశాల పైన పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నీటి వనరుల ఆవశ్యకత బ్రోచర్ను విడుదల చేశారు. ఇదే తరుణంలో ప్రధానోపాధ్యాయురాలు, సహచర ఉపాధ్యాయులు జే వి ఎస్ చంద్రశేఖర్ ను శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పత్తిపాటి నివేదిత సీనియర్ ఉపాధ్యాయ ని జొన్నలగడ్డ నాగలక్ష్మి, స్టాఫ్ సెక్రటరీ మేదరాజు శ్రీనివాస్ , వ్యాయామ ఉపాధ్యాయులు పసుపులేటి వీరరాఘవయ్య, పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ డిపోలో మజ్జిగ పంపిణీ

### పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్టిలో ఉంచుకొని ఎండి సజ్జనర్ ఆదేశానుసారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం



దేవరకొండ జనం సాక్షిమార్చి 22
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండి సజ్జనర్ ఆదేశానుసారం దేవరకొండ ఆర్టిసి డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సే తమ కర్తవ్యం గా భావించి పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వారి ఆరోగ్యం కొరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## అంగన్వాడిలో పౌష్టిక ఆహారంపై అవగాహన కార్యక్రమం



చిలుకూరు,మార్చి 22(జనం సాక్షి): మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మార్చి09 నుండి మార్చి 23 వరకు జరుగుతున్న పోషణ పక్వాడ అభియాన్ లో భాగంగా మండల కేంద్రములో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని అంగన్వాడి 4వ కేంద్రం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ ఆర్.సునీత మాట్లాడుతూ పోషక ఆహార లోపం ఉన్న చిన్నారులను గుర్తించి వారి తల్లులకు పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించి పోషణ పక్వాడ కార్యక్రమాలు సక్సెస్ చేయాలని అన్నారు. ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కిశోర బాలికలకు, గర్భిణీలకు, బాలింతలకు, రక్తహీనత గురించి అవగాహన కల్పించారు. సమతుల ఆహారంతో బాలికలు ఆరోగ్యంగా ఎదుగుతారని పోషకాహార లోపాన్ని అరికట్టడానికి చిరుధాన్యాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంత వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సిరికొండ కవిత,ఆయా పుల్లమ్మ, కాసాని అనురాధ, బెల్లంకొండ లక్ష్మి, కిశోర బాలికలు, తల్లులు, పాల్గొన్నారు.

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అక్రమ అరెస్టు అప్రజాస్వామికం



నల్గొండ మార్చి 22 (జనంసాక్షి)
ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ని లిక్కర్ స్కామ్ అనే అవినీతి మరకను అంటిస్తూ అరెస్ట్ చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యార శీను అన్నారు. శుక్రవారం నల్గొండలో ఆయన మాట్లాడుతూ దేశంలో మూడవ అతి పెద్ద రాజకీయ పార్టీగా అనతి కాలంలోనే ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చి దేశవ్యాప్తంగా ఆమ్ ఆద్మీ పార్టీ విస్తరించాడాన్ని జిర్ణించుకోలేని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈడీని ఉషి గోలిపి ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ నాయకత్వాన్ని అక్రమకేసులు అంటకట్టి అరెస్ట్ చేస్తున్నారన్నారు. ఢిల్లీలో పేద ప్రజల పిల్లలకు ప్రపంచంలోనే అత్యున్నత స్థాయి విద్య విధానాలు తెచ్చి వసతులు కల్పించినందుకా,పేదప్రజల కు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తునందుకా ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ను అరెస్టు చేస్తున్నారా ఈడీ, మోడీ సమాధానం చెప్పాలన్నారు. మోడీకి, ఎన్డీఏ కూటమికి అనుకూలంగా వుంటే అవినీతిపరులైన నీతిమంతులవుతారాన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీని భూస్థాపితం చెయ్యాలనుకుంటే గోడకు కొట్టిన బంతిలాగా దేశవ్యాప్తంగా విస్తరిస్తామన్నారు. తక్షణమే ఆమ్ ఆద్మీ పార్టీ అరెస్ట్ చేసిన నాయకులను విడుదల చేయ్యాలని డిమాండ్ చేస్తున్నామని, కేజ్రీవల్ అరెస్ట్ ప్రజాస్వామ్యనికి చెంపపెట్టులాంటిదని, ప్రతి ఒక్కరూ కేజ్రీవాల్ అరెస్టును ఖండించాలని కోరారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు

### ఎస్ఐ రామ్మూర్తి

కొండమల్లేపల్లి మార్చి 22 జనం సాక్షి :
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో హైదరాబాద్ రోడ్ లో శుక్రవారం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఐ రామ్మూర్తి మాట్లాడుతూ మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానులను హెచ్చరించారు ఎవరికైనా ఇసుక అవసరం ఉంటే తాసిల్దార్ అనుమతి తీసుకోవాలని తెలిపారు

## మహిళా శక్తి.. ప్రగతికి దీప్తి

ఇటీవల విద్యార్థులు, పోలీసుల, అగ్నిమాపయ వైద్యారోగ్య సిబ్బందికి ఏకరూప దస్తులును కుట్టే బాధ్యతను అప్పగిస్తున్నట్లు సర్కారు ప్రకటించింది. దీంతో సెర్ప్ అధికారులు ఇప్పటికే మండలాలు, జిల్లా కేంద్రంలో కుట్టు శిక్షణ పొందేలా అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహార పంపిణీ ఆర్డర్లను సంఘాలకే అందించేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. అయితే వీరంతా కుట్లు, అల్లికలు, కిరాణ దుకాణాల ఏర్పాటు దగ్గరే ఆగిపోతున్నారు. ఇక మీదట శిక్షణ కార్యక్రమలతో ప్రగతికి బాటలు వేయనున్నారు.

**ఉత్పత్తుల తయారీకి బ్రాండిరగ్..**

జిల్లాలో మహిళలు తయారుచేసే వస్తువులకు బ్రాండిరగ్ కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అనేక మంది పచ్చళ్లు, అప్పడాలు, పసుపు కారంపొడి, న్యాప్కిన్‌లు ఆహార ఉత్పత్తులు, చేనేత వస్తువులు తయారు చేస్తున్నారు. ఆయా ఉత్పత్తులకు ప్రభుత్వం బ్రాండిరగ్ కల్పిస్తే అమ్మకాలు మరింత పెరగనున్నాయి.

**బీమా సౌకర్యం..**

సంఘాల్లోని ప్రతి ఒక్కరికీ రూ.5లక్షల వరకు బీమా వర్తించనుంది. సహజ మరణం లేదా ప్రమాదవశాత్తూ మృతి చెందినా, రుణం వాయిదాలను మాఫీ చేసి, బీమా సదుపాయాన్ని అమలు చేస్తారు. ఏటా వడ్డీలేని రుణాలను అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి సంఘానికి రూ.20లక్షల వరకు మాత్రమే పరిమితి ఉండగా సభ్యులు తలాకొంత తీసుకునేవారు. ఇప్పుడు ఒక్కో సభ్యురాలికి సూక్ష్మ పరిశ్రమలకు తగినట్లుగా ఇవ్వనున్నారు.

## వేసవిలో మొక్కలకు నీరు అందించాలి డిపిఓ

### నర్సరని పరిశీలిస్తున్న డిపిఓ సురేష్ కుమార్



పెన్ పహాడ్, మార్చి 22 (జనం సాక్షి ) : మండల పరిధిలోని అనంతారం గ్రామ పంచాయతీని జిల్లా పంచాయతీరాజ్ అధికారి సురేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రామపంచాయతీలో ఉన్న నర్సరీని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం మొక్కలు నాటడం కోసం మొక్కలను రెడీ చేయాలని ప్రతిరోజు నర్సరీలోని మొక్కలకు నిరు కొట్టి గ్రేడింగ్ చేయాలని సూచించారు, గ్రామపంచాయతీలో చేతి పంపు పని చేస్తుందా లేదా అని చెక్ చేయడం జరిగింది, పశువుల తొట్టిలో నీళ్లు నింపడం పరిశీలించారు వేసవిలో పశువులకి నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు, ఈరోజు గ్రీన్ డే ఫ్రైడే లో భాగంగా మొక్కలకి నీరు కొట్టడం జరిగింది, గ్రామపంచాయతీలో ఉన్న అన్ని మొక్కలకి, ప్రకృతి వనాలలోని మొక్కలకు రెగ్యులర్గా నీరు కొట్టాలని సూచించారు, గ్రామపంచాయతీ లోని ప్రజలకి త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి నరేష్ పంచాయతీ కార్యదర్శి రాజేష్, పాల్గొన్నారు...




## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం బాలు నాయక్

చింతపల్లి మార్చి 22(జనం సాక్షి)
నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం అని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం లోని మాల్ పట్టణంలో వూరే యాదయ్య గార్డెన్ లో మాజీ మంత్రి పెద్దలు జానారెడ్డి , రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్యే బాలు నాయక్, ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండికాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి చింతపల్లి మండలంలో నెల్వలపల్లి, ఘడియ గౌరరం, బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం నుండి నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో లక్ష మెజార్టీతో ఇస్తామని జానా రెడ్డికి మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, ముచర్ల యాదగిరి, ఎరుకల వెంకటయ్య గౌడ్, దొంతం వెంకట నరసింహారెడ్డి,దొంతం సంజీవరెడ్డి, గోపిడి కృష్ణారెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చట్టాలి

### - పార్టీ గెలుపుకై ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి

### అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి

కోదాడ,జనంసాక్షి:
రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థికి భారీ మెజార్టీ అందించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లాగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు,జడ్పిటిసి కొణతం ఉమా శ్రీనివాస్ రెడ్డి,ఎంపిటిసిలు,కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,సీనియర్ నాయకులు బుర్రా పుల్లారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్లు బాబు నాయక్,గుర్రం వెంకటరెడ్డి,మండల నాయకులు దేగ కొండయ్య,అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు,గొండ్రియల సొసైటీ మాజీ చైర్మన్ బుర్రా నరసింహారెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగుల్ మీరా,ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ సర్పంచులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బూర్గంపహాడ్ మండల కేంద్రంలో మన ఇసుక వాహనం ప్రారంభించిన తహసిల్దార్ ముజాహిద్



బూర్గంపహాడ్ మార్చి 22 (జనంసాక్షి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గుంపహాడ్ మండలం కేంద్రంలో మన ఇసుక వాహనం ద్వారా ఇసుక ఆన్లైన్ బుకింగ్ తో ఇసుక విక్రయాలను తహశీల్దార్ ముజాహిద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న నూతన ఇసుక పాలసీ విధానం వల్ల ఇసుక ఇక నుంచి చౌకధరకు లభిస్తుందని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా ఇసుక విక్రయాలు నిర్వహించేందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వారా అధునాతన సాఫ్ట్వేర్ను రూపొందించినట్లు తెలిపారు. ప్రస్తుతం బూర్గంపహాడ్ ఇసుక రీచ్ ద్వారా ఇసుక లభ్యమవుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కొత్తగా నిర్మించే నిర్మాణాలకు అసౌకర్యం కలగకుండా ఈ ఇసుక రీచ్ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక రీచ్లలో ఇసుక రవాణా చేసేందుకు అవకాశం ఉందన్నారు. నిర్దేశించిన సమయంలో కాకుండా ఇతర సమయాల్లో ఇసుక రవాణా చేసే వీలులేదని, ఇసుక రీచ్ల వద్ద ప్రభుత్వం నుంచి ఉద్యోగులను ఉంచనున్నట్లు తెలిపారు. సాండ్ ట్యాక్స్ విధానంలో ఎక్కడి నుంచైనా ఇసుక తరలించేందుకు ట్రాక్టర్ యజమానులు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇసుక కావాలని రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తికి, ట్రాక్టర్ యజమానికి, డ్రైవర్ సెల్కు మెస్సేజ్ చేయడంతో పాటు ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ జీపీఆర్ఎస్ విధానాన్ని అనుసంధానం చేయడం ద్వారా ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ ఎక్కడ ఉందో స్పష్టంగా తెలుసుకునే వీలుంటుందన్నారు. ఇసుక రవాణాకు సంబంధించి చెల్లింపులు ఆన్లైన్ విధానం ద్వారానే జరుగుతాయని, నేరుగా చెల్లింపులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నర్సింహారావు, ఆర్ ఐ ముత్తయ్య, ఎస్ ఆర్ ఓ యుగంధర్, బూర్గుంపహాడ్ ఈ ఒ సమ్మయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో మణుగూరు సబ్ డివిజన్ పోలీస్



మణుగూరు, మార్చి 22 (జనంసాక్షి) పట్టణ ప్రజలకు మణుగూరు సబ్ డివిజన్ పోలీసులు అందుబాటులో ఉంటారని, ప్రతి పోలీస్ ప్రజా సేవకుడే అని మణుగూరు సబ్ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కానిస్టేబుల్ షేక్ అబ్దుల్ షమీమ్ కు షీల్డ్ , నగదు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ... నాలుగు రోజుల క్రితం ఆదర్శనగర్ లో నివాసం ఉంటున్న ప్రభుత్వ నేత్ర వైద్యాధికారి జి సంజీవరావు ఇంట్లో చార్జింగ్ పెట్టిన ఐ ఫోన్ ని గుర్తుతెలియని వ్యక్తి దొంగతనం చేయడం జరిగింది. ఫిర్యాదు చేసిన 30 నిమిషాల్లో ట్రేస్ చేసి పోయిన ఫోను బాధితునికి అప్పగించారు. సీఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ షేక్ అబ్దుల్ షమీమ్ తన ప్రతిభ కనపరిచి పోయిన ఐఫోన్ ని అర గంటలో చేదించినందుకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి షీల్డ్ , నగదు రూపంలో అవార్డు అందజేశారు. ప్రజలకు ఏ ఇబ్బంది కలిగిన 24/7 మణుగూరు సబ్ డివిజన్ పోలీసులు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సిఐ సతీష్ కుమార్ ,ప్రభుత్వ నేత్ర వైద్యాధికారి సంజీవరావు కానిస్టేబుల్ షమీమ్ పాల్గొన్నారు.

# అన్ని గ్రామాల్లో ఐకెపీ కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

**త్రాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి**

**ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి**

**కరువు మండలాలను వెంటనే ప్రకటించాలి**

**-సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
యాసంగి ధాన్యం చేతికి వచ్చినందున అన్ని గ్రామాల్లో ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో నిర్వహించిన పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాసంగి వరి సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రభుత్వం వెంటనే అన్ని గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం మూలంగా రైతులు ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్ముల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. దీంతో గిట్టుబాటు ధర లభించక రైతాంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. వర్షాభావంతో ఇప్పటికే సగం వరి చేలు ఎండిపోయాయన్నారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయించిన మద్దతు ధరల బ్యానర్ పెట్టాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన బోనస్ కూడా ఈ రబిలో ఇవ్వాలని కోరారు. జిల్లాలో అనేక గ్రామాల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లాలో వేలాది ఎకరాలలో సాగునీరు లేక పంటలు ఎండిపోతున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితుల ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే కరువు మండలాలను ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు. కరువులో పేదలని ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించి 200 రోజులు ఉపాధి పని ఇవ్వాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలిరూ. 600ఇవ్వాలని కోరారు. కోలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ గా గడ్డం ఉపేందర్ యాదవ్..



కూసుమంచి మార్చి 22 ( జనం సాక్షి ) : కూసుమంచి మండల యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ గా నాయకన్ గూడెం గ్రామానికి చెందిన గడ్డం ఉపేందర్ యాదవ్ నియమితులయ్యారు. ఆయన గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏఐసీసీ, టిపిసిసి పిలుపు ఇచ్చిన అనేక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ మండలంలో మరియు గ్రామంలో బలోపేతానికి ఆయన పని చేశారు ఆయన సేవలను గుర్తించిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండ్లపల్లి సంతోష్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీకి చేరవేసి ఆయనను కూసుమంచి మండల యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ గా నియమించారు నియామక పత్రాన్ని మండలంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఉపేందర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దమ్మపేట పిహెచ్సి ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్. శిరీష..

దమ్మపేట మార్చి 22 (జనం సాక్షి):
దమ్మపేట మండల ఆరోగ్య కేంద్రాన్ని కొత్తగూడెం జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ శిరీష ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రతను పర్యవేక్షించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఓఆర్ఎస్ ద్రావణాన్ని అన్ని ఉప కేంద్రాల్లో ప్రజలకు అందుబాటులో వుంచి,ఎండల వల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులను తెలియపరచాలని, డెలివరీల సంఖ్యను మెరుగుపరచాలని ప్రజలకు అన్నివేళలా వైద్యం అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. ఆరోగ్య సూచికల రిజిస్టర్ ను మైంటైన్ చేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో పి.ఓ.డి.టి.డా.సుకృత.ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.మణిదీప్ తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ వైద్యులు పల్నాటి తిరుపతిరావు ఇకలేరు

**- సిపిఐ ,సిపిఎం నాయకులు ఘన నివాళి**

**- సంతాపం తెలిపిన జిల్లా నాయకులు. పట్టణ పుర ప్రముఖులు.**

**- బ్రెయిన్ స్ట్రోక్ తో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**



మణుగూరు, మార్చి 22 (జనంసాక్షి):
మణుగూరు పట్టణ సీనియర్ వైద్యులు పల్నాటి తిరుపతిరావు గత కొన్ని రోజులుగా బ్రెయిన్ స్ట్రోక్ తో హైదరాబాద్ ఎ ఐ జి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ, సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య , నెల్లూరి నాగేశ్వరరావు, మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఎర్ర జెండా కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మణుగూరు పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా ఎంతో మందికి సుపరిచితులై ఎంతో మంది ప్రాణాలు కాపాడిన ప్రాణదాత తిరుపతిరావు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. వామపక్ష భావాలు కలిగిన డాక్టర్ తిరుపతిరావు కి సిపిఎం పార్టీ సానుభూతి పరులుగా, పార్టీ లో ఉన్నారు. మణుగూరు పట్టణ ప్రజలు ప్రముఖులు వ్యాపారవేత్తలు పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళ సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి ఆర్ లక్ష్మీనారాయణ, సిపిఐ మణుగూరు మండలం పట్టణ కార్యదర్శి లు దుర్గ్యాల సుధాకర్,జంగం మోహన్ రావు, ఏఐటియుసి మణుగూరు మండలం కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, సిపిఐ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు ఎస్ కే సర్వర్, మంగి వీరయ్య, కొత్తపల్లి సీతారాములు, ఎస్వి నాయుడు, తోట రమేష్, ఆదర్ల రాములు, సోందే కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందేలనిర్వాహాకుల అరెస్ట్



పెనుబల్లి, మార్చ్ 22(జనం సాక్షి ) కోడి పందేలు నిర్వహిస్తున్నవారి పై దాడులు నిర్వహించి నిర్వాహాకులను అరెస్ట్ చేసినట్లు వివిఎం బంజర్ ఎస్ ఐ కె. వెంకటేష్ తెలిపారు, శుక్రవారంమండలపరిధిలో లంకపల్లి గ్రామ శివారులో కోడి పందెలు నిర్వహిసున్నారనే సమాచారంతో ఎస్ ఐ వెంకటేష్ తన సిబ్బందితో దాడులునిర్వహించి ఎనిమిది మంది కోడి పందేలా నిర్వాహాకులను ఆదుకులోకి తీసుకున్నారు, వారివాద్దనుండి రూ. 4000లు, రెండు కోడి పుంజులు, మూడు ద్విచక్రవాహనాలను స్వాధీనం పరుచుకున్నారు, అనంతరం సీజ్ చేసి పంచనామా నిర్వహించి వారిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.